


ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం | 21 జూన్, 2026 | పేజీలు :06

# 100 శాతం స్త్రీ నిధి రికవరీ, రుణాల పంపిణీ

## కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** స్త్రీ నిధి రికవరీని 100 శాతానికి పెంచడంతో పాటు రుణాల పంపిణీని శత శాతం పూర్తి చేసే దిశగా అధికారులు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శనివారం నిర్వహించిన స్త్రీ నిధి జిల్లా సమీక్షా సమావేశం లో రికవరీ,రుణాల పంపిణీ, డిజిటల్ సేవల వినియోగం, సుస్థిర జీవనోపాధులు, ఆర్థిక క్రమశిక్షణ అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ* జిల్లాలో స్త్రీ నిధి రుణ చెల్లింపులు పూర్తిగా డిజిటల్ విధానంలో జరగాలని, అన్ని రికవరీలు మన స్త్రీ నిధి యాప్ ద్వారానే బదిలీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లావాదేవీలలో పారదర్శకత, వేగవంతమైన అడ్జస్ట్‌మెంట్, సమగ్ర సమాచార నిర్వహణ కోసం అన్ని స్థాయిలలో యాప్ వినియోగాన్ని మరింత విస్తరించాలని తెలిపారు.అక్రమాలకు పాల్పడే విఓఎల అంశంపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించని స్వయం సహాయక సంఘాలపై అవసరమైతే రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం చర్యలు చేపట్టాలని సూచించారు.రికవరీతో పాటు ఇతర విధుల నిర్వహణలో స్త్రీ నిధి, సెర్ప్, మెప్మా సిబ్బందికి అన్ని స్థాయిలలో పూర్తి సహకారం అందించాలని, విధుల నిర్వహణకు ఆటంకం కలిగించే చర్యలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.జూన్ నెలాఖరు నాటికి జిల్లా రికవరీని 70 శాతానికి పెంచాలని, క్రెడిట్ లక్ష్యాన్ని కనీసం 30 శాతానికి చేరేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జీవనోపాధి రుణాల మంజూరునుn పెంచడంతో పాటు జీరో రికవరీ సంఘాల సంఖ్యను సున్నాకు తీసుకురావాలని సూచించారు.జూలపల్లి, ఎలిగేడు, పాలకుర్తి, మంథని, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, శ్రీరాంపూర్, పెద్ద పల్లి మండలాల్లో రికవరీ పనితీరు మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.జూన్ నెలాఖరు నాటికి గణనీయమైన పురోగతి సాధించేలా క్షేత్రస్థాయి సిబ్బంది కృషి చేయాలని తెలిపారు.మహిళల సుస్థిర జీవనోపాధుల అభివృద్ధికి స్త్రీ నిధి రుణాలను సమర్థవంతంగా వినియోగించేలా అన్ని శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల ఆర్థిక సాధికారతకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, అదే సమయంలో ఆర్థిక క్రమశిక్షణ, సకాలంలో రుణ చెల్లింపులు, క్షేత్రస్థాయి సిబ్బందికి పూర్తి సహకారం అందించడం అవసరమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ మీ. కాళిందిని, ఎడిఆర్‌డిఒ రవీందర్ , స్త్రీ నిధి ఆర్ ఎం ఆర్. దుర్గా ప్రసాద్ గారు, జిల్లా సమాఖ్య అధ్యకురాలు స్వప్న కార్యదర్శి శోభా, కోశాధికారి జి. స్వప్న అందరూ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు వివిధ శాఖల అధికారులు, సెర్ప్, మెప్మా, స్త్రీ నిధి సిబ్బంది,జిల్లా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.



## కుక్క దాడిలో గాయపడ్డ వారిని

# పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పోతారం గ్రామంలో పిచ్చికుక్క 11మందికిపైగా ప్రజలకు, మహిళలను తీవ్రంగా గాయపరిచింది. తీవ్రంగా గాయపడ్డ వారు జగిత్యాల జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా వారిని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాయపడిన ప్రజలు ధైర్యంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వసతులు, మందులు అందుబాటులో ఉన్నాయని, గాయపడ్డ వారికి వ్యాక్సిన్ కూడా ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం కుక్కలకు వ్యాక్సిన్‌తో పాటు సంతాన ఉత్పత్తి కాకుండా చర్యలు చేపట్టిందని అన్నారు. గ్రామ ప్రజాప్రతినిధులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వారి వెంట సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్, ఏఎంసి చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి, సమిండ్ల శ్రీనివాస్, బాల ముకుందం, రాజ్ కుమార్, నక్కల రవీందర్ రెడ్డి, బోనగిరి నారాయణ, ఆసుపత్రి వైద్యులు, పలువురు నాయకులు ఉన్నారు.

## ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా

# తక్షణమే స్పందించి న్యాయం

### గంబిరావుపేట పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందిస్తు బాధితులకు చట్టపరిధిలో న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశించారు. శనివారం గంభిరావుపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేసుల పురోగతి, పెండింగ్ దర్యాప్తులు, స్టేషన్ రికార్డులు, సిబ్బంది హాజరు, రౌడీషీటర్లు, నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించి, ప్రజలకు అందిస్తున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు.విధినిర్వహణలో అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆదేశించారు.నేను సైతం కార్యక్రమంలో భాగంగా పట్టణాల్లో, గ్రామాల్లో ప్రజలకు నేరాల నియంత్రణలో,కేసుల చేదనలో సీసీ కెమెరాల ప్రాముఖ్యత వివరిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బంది గ్రామాలను సందర్శిస్తు ప్రజలతో మమేకం అవుతూ సైబర్ నేరాలు,రోడ్డు భద్రత నియమాలు , గంజాయి , డ్రగ్స్ వలన కలుగు అనర్థాలపై విస్తృతంగా అగహన కల్పించాలన్నారు. గ్రామాల్లో రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తులను తనిఖీ చేయడంతో పాటు రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచి, ప్రస్తుతం వారి కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.



# మత్స్య రంగంలో రైతులు, మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జిల్లాలో మత్స్య రంగం ద్వారా రైతులు, మహిళా సంఘాలకు స్థిరమైన ఆదాయం కల్పించే దిశగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అక్రమ చేపల చెరువులు, ఫిష్ కేజీల ఏర్పాటు, ఉపాధి అవకాశాలపై అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం జలాశయ విస్తీర్ణంలో కేవలం ఒక శాతం భూభాగాన్ని మాత్రమే ఫిష్ కేజీల ఏర్పాటుకు వినియోగించవచ్చని తెలిపారు. ఎల్లంపల్లి జలాశయంలో మొత్తం 120 ఫిష్ కేజీలను ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. ఒక్కో కేజీ పొడవు 7.5 మీటర్లు, లోతు 4 మీటర్లుగా ఉంటుందని, 12 కేజీలతో ఒక బ్యాటరీ, మొత్తం 10 బ్యాటరీలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కేజీల్లో బ్లాక్ కెలాథియా చేపల పెంపకం చేపట్టనున్నట్లు తెలిపారు.ఒక్కో బ్యాటరీ ఏర్పాటుకు వాకింగ్ ట్రాక్‌తో కలిపి సుమారు రూ.28 లక్షల వ్యయం అవుతుందని తెలిపారు. 6 నుంచి 7 నెలల్లో చేపలు 600 నుంచి 700 గ్రాముల బరువుకు పెరుగుతాయని, ఒక్కో కేజీలో 2,500 చేప పిల్లలను వదిలితే 80 శాతం జీవన శాతంతో సుమారు 2 వేల చేపలు పెరుగుతాయని చెప్పారు. ఒక్కో కేజీ ద్వారా సుమారు రూ.30 వేల లాభం వచ్చే అవకాశం ఉందన్నారు.ఫిష్ కేజీల నిర్వహణలో మండల స్థాయి మహిళా స్వయం సహాయక సంఘాలు, రైతు సంఘాలను భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారుల్లో యాజమాన్య భావన పెంపొందేందుకు కనీసం 10 శాతం పెట్టుబడి వారివద్ద నుంచే ఉండేలా చూడాలని ఆదేశించారు. ఆసక్తి కలిగిన రైతులను గుర్తించి రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్‌పీఓ) ఏర్పాటు చేయాలని సూచించారు.వ్యవసాయ భూముల్లో చేపల చెరువుల ఏర్పాటు కోసం సుమారు రూ.35 లక్షల పెట్టుబడి అవసరమవుతుందని, నిర్వహణ వ్యయం రూ.54 లక్షలు ఉంటుందని తెలిపారు. ఒక్కో కల్చర్‌కు 7 నుంచి 8 నెలల్లో సుమారు రూ.17 లక్షల లాభం వచ్చే అవకాశముందని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న రైతులకు ఈ వివరాలు తెలియజేసి ముందుకు వచ్చే వారికి సహకారం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రైతుకు సంవత్సరానికి కనీసం రూ.2 లక్షల అదనపు ఆదాయం వచ్చేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.ఫార్మసీ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవసరమైన శిక్షణ, ఉపాధి అవకాశాలు, ఆర్థిక సహకారం అంశాలపై సమగ్ర అంచనాలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. టెలీ పెర్ఫార్మెన్స్, ఫాక్స్‌కాన్ సంస్థలు 500 మంది యువతకు ఉపాధి కల్పించేందుకు సిద్ధంగా ఉన్నందున, ఐడీఓసీలో నిర్వహించనున్న జాబ్ మేళాను సమర్థవంతంగా నిర్వహించి ఎక్కువ మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రభుత్వ సహకారంతో ఉద్యోగాలు పొందిన యువత విజయాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉపాధి కల్పన సేవల ద్వారా ఉద్యోగాలు పొందిన వారి విజయగాథలు ఎక్కువ మందికి చేరేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, తద్వారా మరింత మంది యువత ఈ సేవలను సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



# బాధిత కుటుంబానికి అండగా నరేందర్ రెడ్డి

**ప్రజాపక్షం / రామడుగు :** మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది వేణుగోపాల్ రెడ్డి గత వారం రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయలపాలై కరీంనగర్‌లో చికిత్స పొందడంతో పరిస్థితి విషమించి కాలు కోల్పోయాడు. ఈ విషయం వి.ఎన్ఆర్ ఫౌండేషన్ సభ్యుల ద్వారా తెలుసుకున్న ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి శస్త్ర చికిత్స కోసం రూ.50 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం శ్రీరాములపల్లి గ్రామానికి వెళ్లి బాధితుడు కొన్న వేణుగోపాల్ రెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేణుగోపాల్ రెడ్డి సంతానం అయిన ఇద్దరు పిల్లలకు తన విద్యా సంస్థలలో 50 శాతం రాయితీతో విద్యా బోధన అందజేస్తానని హామీ ఇచ్చారు. అలాగే పిల్లల చదువుకు తనవంతు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానని పేర్కొన్నారు. తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు వంచ సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఒంటెల వెంకట రమణా రెడ్డి, రెడ్డి సంఘాల నాయకులు సమ్మిరెడ్డి, దేవ భాస్కర్ రెడ్డి, ఉమ్మెత్తల రవీందర్ రెడ్డి, చింతల శ్రీనివాస్ రెడ్డి, కర్ర అశోక్ రెడ్డి, ఊటుకూరి అనిల్ రెడ్డి, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, కనకయ్యలతోపాటు పలువురు పాల్గొన్నారు.

# మానేరులో ముందస్తు అంతర్జాతీయ యోగా దినోత్సవం

**ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ :** కరీంనగర్ లోని మానేరు విద్యాసంస్థల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రమశిక్షణతో కూడిన యోగాసనాలు వేస్తూ అందరినీ అలరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల చైర్మన్ కడారి అనంతరెడ్డి, డైరెక్టర్ కడారి సునీతా రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ప్రముఖ యోగా ట్రైనర్ లహరిక ఆధ్వర్యంలో విద్యార్థులు పలు రకాల యోగాసనాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల అధినేత సునీత అనంతరెడ్డి మాట్లాడుతూ భారతదేశం ప్రపంచానికి అందించిన అత్యంత అమూల్యమైన సంపద యోగా అని అన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజుల దోపిడీ నియంత్రించాలని వినతి

**ప్రజాపక్షం / మానకొండూర్ :** మండలవ్యాప్తంగా ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు మండల విద్యాశాఖ అధికారి రాపెల్లి శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు రాయకండి కిరణ్ మాట్లాడుతూ మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు పూర్తిగా విస్మరించి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక ఆర్థిక భారం మోపుతూ విచ్చలవిడిగా ఫీజులు, యూనిఫాం, డైరీల పేరిట విద్యను వ్యాపారంగా మార్చుతున్నారని విమర్శించారు. అర్హత లేని ఉపాధ్యాయులతో బోధన నిర్వహించడం వల్ల విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు తనిఖీలు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు సరిగా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పాఠశాలలను సందర్శించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. వినతిపత్రం అందజేసినవారిలో గంజాల అంజి, శ్రీరామోజు వేణు, రాయికంటి అశోక్ తదితరులు ఉన్నారు.



# తహసీల్దార్ లేక సాగని రెవెన్యూ పనులు

## భర్తీ కాని నయాబ్ తహసీల్దార్ పోస్టు

**ప్రజాపక్షం / శంకరపట్నం :** రెవెన్యూ శాఖలో కీలక స్థానాలైన తహసీల్దార్, నయాబ్ తహసీల్దార్ కుర్చీలు శనివారం ఖాళీగా ఉన్నాయి. శంకరపట్నం మండలం తహసీల్దార్ సురేఖ ఇటీవల హుజురాబాద్ రంగనాయకుల గుట్ట సమీపంలో ఓఆర్ఆర్‌పై జరిగిన ప్రమాదంలో గాయపడ్డ విషయం విధితమే. ఆమె స్థానంలో సైదాపూర్ తహసీల్దార్‌ను ఇంఛార్జీగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ సక్రమంగా విధులకు హాజరుకావడం లేదు. నయాబ్ తహసీల్దార్‌గా పని చేసిన ఖాదర్ పదోన్నతిపై బదిలీ కాగా ఆ స్థానాన్ని ఉన్నత అధికారులు భర్తీ చేయలేదు. దీంతో రెండు కీలక స్థానాల్లో అధికారులు లేక రెవెన్యూ, విద్యార్థి సర్టిఫికెట్లు, భూ భారతి, భూ రిజిస్ట్రేషన్ ప్రక్రియ మందగించింది. పాఠశాలలు, కళాశాలలు ఇంజనీరింగ్ వంటి కీలకమైన ఉన్నత చదువులకు అవసరమైన కులం, ఆదాయం, నివాసం వంటి సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు కార్యాలయంలో అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.



# రైతాంగాన్ని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు

**ప్రజాపక్షం / మానకొండూర్ :** రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా విస్మరిస్తూ రైతాంగాన్ని తీవ్రంగా మోసం చేసిందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు మండిపడ్డారు. బోనస్, పంట కొనుగోళ్లు, రైతు భరోసా, రైతు భీమా, యూరియా సరఫరా వంటి అంశాల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రాష్ట్ర కెబినెట్ తీసుకున్న రైతు వ్యతిరేక నిర్ణయాలను వెంటనే ఉప సంహరించుకొని రైతులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులు యూరియా కోసం చెప్పులు లైన్లలో పెట్టే దుస్థితి దాపురించిందని గతంలో కేసీఆర్ ముందస్తు ప్రణాళికతో యూరియాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచేవారని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకమైన కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి కేసీఆర్ చరిత్ర సృష్టిస్తే ప్రస్తుత ప్రభుత్వం ప్రాజెక్టులను నిర్వీర్యం చేస్తూ డెడ్ స్టోరేజీకి పడిపోయేలా చేసిందని ఆరోపించారు. దేశంలో ఎక్కడాలేనివిధంగా రైతుల మేలు కోరి కేసీఆర్ రైతు బంధు ప్రవేశపెట్టారని కానీ రేవంత్ రెడ్డి సర్కార్ రైతు భీమా ప్రీమియం కూడా కట్టలేని దయనీయ పరిస్థితిలో ఉందన్నారు.

# ఘనంగా ఫాదర్స్ డే, సంగీత దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం / కొత్తపల్లి :** కొత్తపల్లి మండలంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఫాదర్స్ డే, అంతర్జాతీయ సంగీత దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ హనుమంత రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వేడుకలలో భాగంగా తండ్రుల కోసం ప్రత్యేకంగా పలు వినోదాత్మక ఆటలు, సరదా పోటీలు, కుటుంబ బంధాలను బలోపేతం చేసే కార్యక్రమాలను నిర్వహించారు. పెద్దసంఖ్యలో తండ్రులు హాజరై ఉత్సాహంగా పాల్గొని తమ పిల్లలతో కలిసి ఆనంద క్షణాలను గడిపారు. పాఠశాల ప్రాంగణం మొత్తం నవ్వులు, సందడి హర్షద్వానాలతో కళకళలాడింది. విద్యార్థుల తండ్రులు క్రీడలలో పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన తండ్రులకు పాఠశాల డైరెక్టర్ హన్మంత రావు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, వియయం ప్రసాదా, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపికృష్ణ, సమన్వయకర్తలు రథీంద్రపాత్రో, భవానీ, నిఖిత, సంగీత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టంగా చదవాలి.. ఉన్నతంగా ఎదగాలి

## డా.బుర్ర మధుసూదన్ రెడ్డి

**ప్రజాపక్షం / కొత్తపల్లి :** విద్యార్థులు ఇష్టంగా చదవి ఉన్నతంగా ఎదగాలని ఎస్సార్ కళాశాల మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం ఫాతిమానగర్ ఆడోరేషన్ సొసైటీ ఆధ్వర్యంలో 105 మంది బాల,బాలికలకు నోట్ బుక్స్, డ్రెస్‌లు, బ్యాగ్‌లు, పెన్స్, పెన్సిల్స్, స్కేల్స్ తదితర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ప్రిన్సిపల్ మాట్లాడుతూ పిల్లలు బాగా చదవాలని నైతిక విలువలతో క్రమశిక్షణ‌తో కూడిన ఉన్నత విద్యను అభ్యసించి సమాజంలో ఉన్నత పౌరులుగా గుర్తింపు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెంట్ ఆల్ఫోన్స్ ప్రిన్సిపల్ ఫాదర్ సంతోష్, సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సిస్టర్ జిసా, సఖీ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ లక్ష్మీ, సిస్టర్ విజయరాణి, సిస్టర్ జాయిస్, సిస్టర్ అరుణ, సంస్థ ప్రతినిధులు మర్రి మల్లేశం, నరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రూప, రమేష్, స్రవంతి, మౌనిక, సరిత, జమున, విజయ,గంగా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం / కొత్తపల్లి :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో శనివారం ఘనంగా యోగా కార్యక్రమం నిర్వహించారు. యోగా శిక్షకురాలు శిశుమందిర్ పూర్వ విద్యార్థిని దండె ప్రియాంక విద్యార్థులు, ఆచార్యులతో కలిసి సూర్య నమస్కారాలు, వివిధ ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా పాఠశాల కార్యదర్శి కోల అన్నారెడ్డి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణలు మాట్లాడుతూ యోగా శారీరక దృఢత్వంతోపాటు మానసిక ప్రశాంతతను పెంపొందిస్తుందన్నారు. నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని సూచించారు. యోగా ద్వారా ఆరోగ్యవంతమైన, క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని పెంపొందించడమే ఈ దినోత్సవం లక్ష్యమని పాఠశాలలో ప్రతిరోజు విద్యార్థులతో యోగా, ధ్యాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రధానాచార్యులు మోర రణధీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్లపై స్పెషల్ డ్రైవ్

**ప్రజాపక్షం / వీణవంక :** ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు జమ్మికుంట రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌తో కలిసి వీణవంక పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక, వ వ్యవసాయ ట్రాక్టర్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా ట్రాక్టర్ల వాహన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రేడియం, రిఫ్లెక్టివ్ సేఫ్టీ స్టిక్కర్లతోపాటు ఇతర భద్రతా ప్రమాణాలను తనిఖీ చేశారు. భద్రతా స్టిక్కర్లు, అవసరమైన పత్రాలు లేని 13 ఇసుక ట్రాక్టర్లను గుర్తించారు. అదేవిధంగా మైనర్ నడుపుతున్న ఒక ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించినవారికి జరిమానాలు విధించి డ్రైవర్లకు, వాహన యజమానులకు రోడ్డు భద్రత చట్టపరమైన నిబంధనలపై పోలీసులు అవగాహన కల్పిస్తూ కౌన్సిలింగ్ నిర్వహించారు.

# వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జూన్ 24న పెద్దపల్లి ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ కె. శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న 2 సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఎం.బి.బి.ఎస్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల



తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని,సివిల్ అసిస్టెంట్ సర్జన్ కి వేతనం రూపాయలు 52,351 ఉంటుందని ,ఇతర వివరాలకు 9492457809, 8499061999 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లా రామగుండం నగరంలోని 23వ డివిజన్ ప్రగతి నగర్‌కు చెందిన బద్రి లక్ష్మి అనే నిరుపేద మహిళ ఇటీవల తన తల్లిని కోల్పోయి తీవ్ర విషాదంలో ఉన్న విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి వెంటనే స్పందించారు.వి హెచ్ ఆర్ టీం సభ్యులు సమాచారం అందించడంతో హరీష్ రెడ్డి నెల రోజుల పాటు సరిపడే నిత్యావసర సరుకులతో పాటు బియ్యం సంచిని అందజేసి ఆర్థికంగా అండగా నిలిచారు.ఈ సందర్భంగా ఆయన ఫోన్ ద్వారా మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు విహెచ్ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి అవసరం వచ్చినా తమకు సమాచారం అందించాలని బాధితురాలు బద్రి లక్ష్మికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి సతీష్,కంకల దేవేందర్, బూరుగు వంశీకృష్ణ,కదర్ల శ్రీధర్, శ్రీకర్, వినయ్, మనోజ్, అజయ్ నిజాం తదితరులు పాల్గొన్నారు. స్థానికులు వ్యాల్ల హరీష్ రెడ్డి సేవా కార్యక్రమాలను అభినందించారు.

## మానసిక, శారీరక ప్రశాంతతకు యోగా ఒక అద్భుత సాధనం



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంతో పాటు ఒత్తిడిని జయించే అద్భుత సాధనమని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ పేర్కొన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం పాఠశాలలో ఘనంగా యోగ డే వేడుకలు నిర్వహించారు.యోగా శిక్షకులు, పీఈటీల ఆధ్వర్యంలో విద్యార్థులతో సూర్య నమస్కారాలు, పద్మాసనం,చక్రాసనం, భుజంగాసనం,హలాసనం తదితర యోగాసనాలు చేయించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ యోగా ద్వారా శరీర దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరుగుతాయని వివరించారు. విద్యార్థులు ప్రతిరోజూ యోగా సాధన చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవర్చుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో పీఈటీలు సత్యం,సతీష్, జ్యోతి, మేనేజర్ శివ,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## శరీరాన్ని, మనస్సును ఏకం చేసేదే యోగా జి.ఎం.లు



**ప్రజాపక్షం/రామగిరి:** రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో జి.యం. కార్యాలయం నందు నిర్వహించిన యోగాభ్యాస కార్యక్రమాన్ని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.అనంతరం జి.ఎం.కార్యాలయంలోని వివిధ విభాగాధిపతులు,అధికారులు, ఉద్యోగులతో యోగా శిక్షకుడు బొంకూరి మోహన్ యోగాభ్యసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జి.యం లు మాట్లాడుతూ యోగా అనేది శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడమే కాకుండా, ఒత్తిడిని నివారిస్తుందని అన్నారు.ప్రపంచ మానవాళి ఆరోగ్యం కోసం భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషితో ఐక్య రాజ్య సమితిలో ఆమోదింపబడి 21 జూన్ రోజు ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం యోగా దినోత్సవం జరుపుకుంటున్నారన్నారు.ప్రపంచ దేశాలు యోగా విశిష్టతను గురించి అవగాహన కల్పిస్తూ, యోగాభ్యసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. ఉద్యోగులందరూ యోగా చేస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు సంతోష్, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షులు కోల శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ ఎ.ఉదయ భాస్కర్,ఎస్వోటుజిఎం బండి సత్యనారాయణ,పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, వివిధ విభాగాధిపతులు,అధికారులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ లతో సమ న్యాయం




**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** లోక్ అదాలత్ లతో ఇరు వర్గాలకు సమ న్యాయం అందుతుందని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లలో ఇరు పక్షాల అంగీకారంతో రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు. కక్షిదారులు వ్యయ ప్రయాసలకు గురి కాకుండా ఇరు వర్గాలు రాజీ ద్వారా తమ కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు . లోక్ అదాలత్ తీర్పులపై ఎలాంటి అప్పీలు ఉండదని తెలిపారు. ఈ సందర్భంగా పలు క్రిమినల్ కేసులు,కుటుంబ వివాదాలు,భూమి తగాదాలు,చెక్ బౌన్స్,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించిన పలు కేసులను పరిష్కరించారని కోర్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వోడ్నాల రవీందర్,ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఏజీపీ దూడం ఆంజనేయులు, సెంకడ్ క్లాస్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య, లోక్ అదాలత్ సభ్యులు మాడూరి ఆంజనేయులు,చీకటి సంతోష్,న్యాయవాదులు ఆవుల లక్ష్మి రాజం,భూసారపు బాలకిషన్ ప్రసాద్,పడాల శ్రీరాములు,జోగుల రమేష్ ,ఆవుల శివకృష్ణ,గుడ్ల వెంకటేష్,సిఐ రంజిత్ రావు, సుల్తానాబాద్,జూలపల్లి,ఎలిగేడ్ ఎస్సైలు చంద్ర కుమార్,మల్లేష్, కోర్టు సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## పేదల సొంతింటి కల సాకారం



**ప్రజాపక్షం/ముత్తారం:** పేదల సొంతింటి కల సాకారం అవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు.ముత్తారం మండలంలోని ఆడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులు ఎడ్ల తిరుమల నర్సింగం దంపతులకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆశీస్సులతో ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది.ఈ ఇంటి నిర్మాణంలో భాగంగా శనివారం ఏర్పాటు చేసిన స్లాబ్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ,కమాన్ పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొట్టే ఉపేందర్,అకోజ్ అశోక్ చారి,యూత్ కాంగ్రెస్ నాయకులు లక్కం రాజు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నిరుపేదలకు సొంతిల్లు అందించి,వారి ముఖాల్లో ఆనందం చూడటమే మంత్రి శ్రీధర్ బాబు ప్రధాన ఆశయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని మండల న్యాయ సేవ అధికార సంస్థ, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి స్థానిక కోర్టు ఆవరణలో పట్టణానికి చెందిన యోగా మాస్టర్ యెల్లే మల్లేశం వివిధ యోగ ఆసనాలు నేర్పించి వ్యాయామం చేయించారు.ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ యోగా చేయడం ద్వారా శరీరం లోని అన్ని అవయవాలకు వ్యాయామం జరుగుతుందని, ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు.యోగా చేయడం ద్వారా అనారోగ్య సమస్యలు దరిచేరవని,ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా మాష్టర్ ఎల్లె మల్లేశం ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొడ్నాల రవీందర్, సత్యనారాయణ, శివకృష్ణ, న్యాయవాదులు పడాల శ్రీరాములు,జోగుల రమేష్ , బోయిని భూమయ్య,పెగడ శ్యామ్ సుందర్,గుడ్ల సిబ్బంది పాల్గొన్నారు.

## ఇన్‌చార్జి తహశీల్దార్ రాక సాగని రెవెన్యూ పనులు

**–ప్రజాపక్షం/శంకరపట్నం:** రెవెన్యూ శాఖలో కీలక స్థానాలైన తహశీల్దార్ కుర్చీలు ఖాళీగా ఉన్నాయి.శంకరపట్నం మండలం తహశీల్దార్ సురేఖ ఇటీవల హుజురాబాద్ రంగనాయకుల గుట్ట సమీపంలో ఓఆర్ఆర్ పై జరిగిన ప్రమాదంలో గాయపడ్డ విషయం విధితమే ఆమె స్థానంలో సైదాపూర్ తహశీల్దార్‌ను ఇన్చార్జిగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీచేసినప్పటికీ సక్రమంగా విధులకు హాజర్ కావడం లేదని,నయాబ్ తహశీల్దార్ గా పని చేసిన ఖాదర్ పదోన్నతిపై బదిలీ కాగా ఆస్థానాన్ని ఉన్నత అధికారులు భర్తీ చేయలేదు దీంతో రెండు కీలక స్థానాల్లో అధికారులు లేక రెవెన్యూ,విద్యార్థిల సర్టిఫికెట్లు ,భూభారతి,భూ రిజిస్ట్రేషన్ ప్రక్రియ మందగించింది.పాఠశాలలు కళాశాలలు ఇంజనీరింగ్ వంటి కిలకమైన ఉన్నత చదువులకు అవసరమైన కులం ఆదాయం నివాసం వంటి సర్టిఫికెట్ల కోసం ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులు కార్యాలయంలో అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.వెంటనే ఈ రెండు స్థానాలను భర్తీ చేసి విద్యార్థులకు సర్టిఫికెట్లు,భూ రిజిస్ట్రేషన్లు,రెవెన్యూ పనులు సాఫీగా జరిగేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని పలుపురు కోరుతున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని వెంకటలక్ష్మి గార్డెన్స్‌లో అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సోమిడి ప్రభాకర్ కుమార్తె కావ్యచందు వివాహ వేడుకలు శనివారం ఘనంగా జరిగింది.ఈ శుభకార్యానికి ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, గ్రామ సర్పంచ్ బొంతల అన్నపూర్ణ ఉపేందర్,అడవి శ్రీరాంపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దేశిని రాజేశం గౌడ్ హాజరయ్యారు.వారితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్కం ప్రభాకర్,మారం వెంకన్న, మార్త మల్లయ్య,అకోజ్ అశోక్ చారి,వార్డు సభ్యులు వీరగోని అంజి తదితరులు ఈ వివాహ వేడుకలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం గాయత్రి విద్యానికేతన్‌లో యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు యోగ యొక్క ప్రాముఖ్యతను వివరించి,యోగ ద్వారా కలిగే శారీరక, మానసిక ప్రయోజనాలను తెలియజేశారు.కార్యక్రమంలో భాగంగా యోగా గురువు మరియు గాయత్రి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ ప్రత్యేక యోగా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.విద్యార్థులలో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, క్రమశిక్షణ పెంపొందించడానికి,అలాగే శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉండేందుకు ఉపయోగపడే పలు యోగాసనాలను ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను వివరించారు.అంతేకాకుండా ప్రస్తుత కాలంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఒత్తిడిని తగ్గించుకోవడానికి, మానసిక ప్రశాంతతను పొందడానికి అనుసరించాల్సిన యోగాసనాల గురించి కూడా అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, చురుకుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం విద్యార్థులు యోగ యొక్క విశిష్టతను తెలుసుకొని,ప్రతిరోజూ యోగ సాధన చేయాలని సంకల్పించారు.ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్,వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి ప్రియాంక, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. యోగ ఆరోగ్యానికి, ఆనందానికి, ప్రశాంతతకు మార్గమని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు.

## అడవిపదిరలో ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మండల కేంద్రంలోని అడవిపదిర గ్రామంలో 'గ్లోరియస్ గాస్పెల్ మినిస్ట్రీస్' ఆధ్వర్యంలో స్థానిక గ్రామ పంచాయతీ పాలకవర్గం సహకారంతో శనివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ప్రముఖ వైద్యురాలు డాక్టర్ ఫ్లోరెన్ ఫిలిప్ గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. రాబోయే రోజుల్లో గ్రామస్తుల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, మినిస్ట్రీస్ ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రూ.13.25 కోట్ల పనులకు పరిపాలనా అనుమతులు

ప్రజాపక్షం/ధర్మపురి : ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గానికి ఎంజిఎన్‌ఆర్‌ఈజీఎస్ 202627 పథకం కింద రూ.13.25 కోట్ల వ్యయంతో 245 సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులకు పరిపాలనా అనుమతులు మంజూరు అయినట్లు ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుముల లక్ష్మణ్ తెలిపారు.ఈమేరకు నిధుల మంజూరుకు దోహదపడిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంజూరు అయిన నిధులతో నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలలో గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్ద ఎత్తున పనులు ప్రారంభం జరుగనున్నట్లు చిలుముల లక్ష్మణ్ పేర్కొన్నారు. గుర్తించిన 245 పనులకు గాను ధర్మపురి మండలానికి 40 పనులకు రూ.273.80 లక్షలు,ఎండపెల్లికి రూ.212 లక్షలు,గొల్లపల్లి కి రూ.324.50 లక్షలు,పెగడపెల్లికి



రూ.241.5 లక్షలు,వెల్గటూర్ కు రూ.164.5 లక్షలు,బుగ్గారం కు రూ.108.5 లక్షలు మొత్తంగా రూ 1325.80 లక్షలు వెచ్చించనున్నట్లు ఆయన చెప్పారు. గ్రామాలలో మెరుగైన రహదారి సౌకర్యాలు, మురుగు నీటి పారుదల వ్యవస్థ, పరిశుభ్రత,ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ఈ పనులు ఎంతగానో దోహదపడుతాయని లక్ష్మణ్ అన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు

ప్రజా పక్షం/మల్యాల : జగిత్యాల జిల్లా మల్యాల పోలీస్ స్టేషన్ లో ఇటీవలే ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన సందీప్ శనివారం మీడియా మిత్రులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. అలాగే పోలీసుప్రజల మధ్య సత్సంబంధాల పెంపునకు కృషి చేస్తానని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి విక్రయించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.రానున్న మొహర్రం పండుగ సందర్భంగా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తామని అలాగే ప్రశాంత వాతావరణం లో పండగ ను జరుపుకోవాలని ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారి పై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని వివరించారు.ఈ సందర్భంగా మీడియా మిత్రులు,ప్రజా ప్రతినిధులు,స్థానిక ప్రముఖులు ఎస్సై సందీప్ ను సత్కరించారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎంపిడి



ప్రజాపక్షం/సారంగాపూర్:జగిత్యాల జిల్లా సారంగాపూర్ ఎంపిడివోగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నీరజ శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వారి వెంట ఎంపివో సలీం ఉన్నారు.

## వర్షాకాలంలో పారిశుద్ధ్యం పట్ల దృష్టిసారించాలి



ప్రజాపక్షం/మల్లాపూర్ : వర్షాకాలం సమీపిస్తుండడంతో గ్రామాలలో సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేకంగా పారిశుద్ధ్యం పై దృష్టి సారించాలని ఎంపిడివో శ్రీకాంత్, వైద్యాధికారిని వాహిని అన్నారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో డాక్టర్ వాహిని ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈనెల 28 నుండి ప్రారంభమయ్యే పల్స్ పోలియో కార్యక్రమం,సీజనల్ వ్యాధులు, నేషనల్ వార్మింగ్ డే కార్యక్రమం హెచ్పివి వ్యాక్సిన్, స్టాప్ డేరీ కార్యక్రమాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ మహేశ్వర్ రెడ్డి,సిహెచ్ఓ రామ్మోహన్,ఆయా గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు,తదితరులు ఉన్నారు.

## త్వరలోనే వేములవాడ బైపాస్ రోడ్డుకు సరికొత్త వెలుగులు

ప్రజాపక్షం/వేములవాడ టౌన్: వేములవాడ పట్టణాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఇందులో భాగంగానే రహదారుల ఆధునీకరణ, ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ, కృషితో పట్టణ బైపాస్ రోడ్డులో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సెంటర్ లైటింగ్ ఏర్పాటు పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ పనుల పురోగతిని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మున్సిపల్ కమిషనర్ లోకేష్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బైపాస్ రోడ్డు పొడవునా జరుగుతున్న విద్యుత్ స్తంభాల ఏర్పాటు, వైరింగ్ పనులను వారు దగ్గరుండి వీక్షించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యత, ఇప్పటివరకు పూర్తయిన పనుల వివరాలను అక్కడ ఉన్న ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రాత్రి వేళల్లో ప్రయాణించే వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని



మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఎక్కడా నాణ్యతా ప్రమాణాల్లో రాజీ పడకుండా, అత్యాధునిక సాంకేతికతతో, నిర్ణీత గడువు లోగా పనులన్నీ ముగించి వెలుతురును అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. పట్టణ ప్రజలతో పాటు వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు సైతం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన ధ్యేయమని, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో త్వరలోనే ఈ పనులన్నింటినీ పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని మున్సిపల్ చైర్మన్ వివరించారు.

## రైతులకు మొండిచేయి చూపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రజాపక్షం/ధర్మపురి : మూడు పంటలకు రైతుబంధు ఇస్తామని,ఏ పంట పండించినా బోనస్ ఇస్తామని రైతులకు అలివిగాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మొండిచేయి చూపుతోందని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ధర్మపురి ఏఎంసి మాజీ చైర్మన్ అయ్యోరి రాజేష్ కుమార్ లు అన్నారు. ధర్మపురి పట్టణంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాత్రికేయుల సమావేశంలో వారు కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరును ఎండగట్టారు. రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి రైతు డిక్లేరేషన్ పేరిట మూడు పంటలకు రైతు బంధు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. అంతేకాకుండా 33 రకాల పంటలకు బోనస్ అని హామీ ఇచ్చి ఇప్పుడు 7 రకాల పంటలకు మాత్రమే బోనస్ పరిధి అంటూ మోసం చేసిందని దుయ్యబట్టారు. నిన్న జరిగిన రాష్ట్ర



క్యాబినెట్ మీటింగ్ అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏమేరకు పంట కొనుగోలు చేయమంటే అంత మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్పడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రైతుల నెత్తిపై పిడుగులు వేసాయని వారు ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో సత్తెమ్మ, బీఆర్ఎస్ పార్టీ పట్టణ కన్వీనర్ బండారి రంజిత్,వెల్గటూర్, బుగ్గారం, ఎండపెల్లి, ధర్మారం రాంచందర్ గౌడ్, మహేష్, జగన్, శ్రీధర్, జలందర్ మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ అధ్యక్షుడిగా బచ్చు వంశీకృష్ణ

ప్రజాపక్షం/వేములవాడ టౌన్: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారి క్షేత్రంలోని వేములవాడ లైన్స్ క్లబ్ అధ్యక్షునిగా బచ్చు వంశీకృష్ణను నియమించారు. పట్టణంలోని మున్నూరు కాపు భవనంలో జరిగిన లైన్స్ క్లబ్ సమావేశంలో బచ్చు వంశీకృష్ణను లైన్స్ క్లబ్ అధ్యక్షునిగా సీనియర్ లయన్ అనంతుల శివప్రసాద్ ప్రకటించారు. వంశీకృష్ణ తో పాటునూ తన తో పాటు ప్రధాన కార్యదర్శిగా కొమ్ము నటరాజ్, కోశాధికారిగా డాక్టర్ వినయ్ లను నియమించినట్లు ఆయన ప్రకటించారు. వీరితో పాటు 14 మంది డైరెక్టర్లను సైతం నియమిస్తూ ప్రకటన జారీ చేశారు. అనంతరం నియమితులైన వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతనంగా ఎన్నికైన బచ్చు వంశీకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో లైన్స్ క్లబ్ అధ్యక్షునిగా నియామకానికి సహకరించిన లైన్స్ క్లబ్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సభ్యులందరినీ ఏకతాటిపై తీసుకువచ్చి లైన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృత పరుస్తామన్నారు. ప్రజలకు లైన్స్ క్లబ్ సేవలను విరివిగా అందించేందుకు కృషి చేస్తానన్నారు. పర్యావరణ రక్షణ కోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. క్లబ్బు సభ్యత్వం పెంచేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు డాక్టర్ చీకటి సంతోష్ కుమార్, తీగల వెంకటేశ్వర రావు, రాపెల్లి శ్రీధర్, మారం కుమార్, డాక్టర్ ఆనంద్ రెడ్డి, నగుబోతు రవీందర్, రాజేందర్, మోటూరి శ్రీనివాస్, జమీల్ అహ్మద్ లతోపాటు సీనియర్ జర్నలిస్టులు, న్యాయవాదులు, పెద్ద సంఖ్యలో లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.




## తాటి,ఈత వనంలో మంటలు

ప్రజాపక్షం/ధర్మపురి : ధర్మపురి మండలం నేరెల్ల చెదలు కుంట సమీపంలో శనివారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో ఈత తాటి చెట్లకు మంటలు అంటుకోగా రూ 2 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు గ్రామ సర్పంచ్ బాలాగౌడ్ తెలిపారు. అకస్మాత్తుగా చెలరేగిన మంటలను గీత కార్మికులు గుర్తించి సర్పంచ్ ద్వారా వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తేవడంతో పెనుప్రమాదం తప్పిందని చెప్పారు.ప్రమాదంలో నష్ట పోయిన గీత కార్మికులను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని సర్పంచ్ బాలాగౌడ్, ఉప సర్పంచ్ కొమురయ్య లు విజ్ఞప్తి చేశారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన జంగిలి చిన్న నర్సయ్య (43) శనివారం ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ నవీన్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ ఐ తెలిపిన వివరాల మేరకు జంగిలి చిన్న నర్సయ్య తరచు మద్యం సేవించి ఇంటికి రావడంతో భార్య కవితతో గొడవలు జరుగుతుండగా, ఇటీవల ఆమె మందలించడంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో నైలాన్ తాడుతో ఉరివేసుకుని మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.మృతుడి మరణంపై ఎలాంటి అనుమానాలు లేవని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై నవీన్ పేర్కొన్నారు.

## పాఠశాలల బంద్ విజయవంతం

ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో, సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని హాస్టల్లకు పక్కా భవనాలు నిర్మించాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న రాష్ట్ర వ్యాప్త పాఠశాల బంద్ ను విజయవంతం చేయాలని ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాపాక నిఖిల్ డిమాండ్ చేశారు. శనివారం ఏబీవీపీ కార్యాలయంలో నిఖిల్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలలకు 23 వేల పాఠశాలలను మూసివేసే కుట్ర రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ఆ యొక్క నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని మండిపడ్డారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరుస్తూ సాంఘిక సంక్షేమ హాస్టల్ కు పక్కా భవనం నిర్మించి గురుకులాల్లో నాణ్యవంతమైన వసతులు కల్పించాలని కోరారు.ఈ సమావేశంలో కుందారపు రాజు,మల్లికార్జున్, పాల్గొన్నారు

## ఇండియన్ ఆర్మీకి కుస్తాపూర్ యువకుడి ఎంపిక

ప్రజాపక్షం/మల్లాపూర్: మండలంలోని కుస్తాపూర్ గ్రామానికి చెందిన జెల్లా శివ ఇండియన్ ఆర్మీకి ఎంపిక అవ్వడం ఎంతో అభినందనీయమని గ్రామ సర్పంచ్ జెల్ల రాజేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం శివను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఇండియన్ ఆర్మీ కి ఎంపికై గ్రామానికి మంచి పేరు తీసుకు రావడం సంతోషనీయదగ్గ విషయమని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాజు,పెద్దులు,అమృతరాజ్ నర్సారెడ్డి,న్నారు.

## లోక్ అదాలత్‌లో ఒక్కటైన దంపతులు

ప్రజాపక్షం/ధర్మపురి : ధర్మపురి కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో మొత్తం 67 క్రిమినల్ కేసులు, 562 పెట్టి కేసులు పరిష్కారమయ్యాయి.ఈ సందర్భంగా న్యాయమూర్తి యోగి జానకి మాట్లాడుతూ రాజీమార్గమే రాజమార్గం అని పేర్కొంటూ,ప్రజలు తమ వివాదాలను పరస్పర అవగాహనతో రాజీ ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు.లోక్ అదాలత్ ద్వారా తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో కేసులు పరిష్కారం అవుతాయని తెలిపారు. రాజీ కావడం ద్వారా ఇరుపక్షాలకు ప్రయోజనం చేకూరడంతో పాటు కోర్టులపై భారం కూడా తగ్గుతుందని అన్నారు.లోక్ అదాలత్ సందర్భంగా విడివిడిగా ఉంటున్న ఒక దంపతులను కౌన్సిలింగ్ అనంతరం తిరిగి కలిసి జీవించేందుకు అంగీకరించారు.ఈ కార్యక్రమంలో సీఐ రాం నరసింహారెడ్డి, ధర్మపురి ఎస్ఐ మహేష్, వెల్గటూర్ ఎస్ఐ ఉదయ్ కుమార్, రవీందర్, ఏజీపీ ఇమ్మడి శ్రీనివాస్, రమేష్,రమేష్, శ్రీకాంత్, రాజేష్, సత్యనారాయణరెడ్డి, నిరంజన్, రౌతు రాజేష్, బత్తిని ఇంద్రకరణ్, హరిప్రసాద్, కోర్టు సూపరింటెండెంట్ భీష్మాచారి, న్యాయవాదులు,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## చీత అధికారుల మెరుపు దాడులు



**ప్రజాపక్షం/ముప్కాల్ :** మెండోరా మండలం లోని సావెల్ గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఆరు ట్రాక్టర్ వాహనాలను చీత అధికారులు పట్టుకుని స్థానిక పోలీసులకు అప్పగించగా ఆరు ట్రాక్టర్ వాహనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుహాసిని తెలిపారు.

## గ్రామ సర్పంచ్‌చే ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభోత్సవం

**ప్రజాపక్షం / సారంగాపూర్ :** సారంగాపూర్ మండలం చించోలి(బి) గ్రామ ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులను శనివారం సర్పంచ్ వన్నెల సాయన్న ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ బడీడు పిల్లలందరినీ పాఠశాలలో ఉండేటట్లు అన్ని రకాల చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఒక రోజు స్పెషల్ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ స్పెషల్ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌లో గ్రామ నాయకులు , యువకులందరూ కలిసి కట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రీ ప్రైమ రీ పునాది లాంటిదని ఇక్కడి నుండే విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చి దిద్దుకుంటారని ఆయన అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రులు వారి వారి పిల్లల వయస్సుల కనుగుణంగా ఆ యా తరగతుల్లో చేర్పించాలని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ బడుల్లో ఉన్నత చదువులు చదువుకున్న ఉపాధ్యాయులు ఉంటారన్న విషయాన్ని అందరూ గ్రహించాలన్నారు. ఉపాధ్యాయులతో సహకరిస్తూ గ్రామస్తుల ముం దర పాఠశాల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షబ్బీర్ అలీ, ఉప సర్పంచ్ దుందుల పోశెట్టి గ్రామ వీడిసి సభ్యులు కుమ్మరి పోశెట్టి, చాట్ల కాశీనాథ్ , ఆరున్, ముత్యం, అశోక్ ముక్తార్ అహ్మద్, ఉపాధ్యాయులు రజిని, విజయ, జాదవ్ రవీందర్, ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయురాలు ఆర్.అశ్విని, ఆయా స్వరూపా రాణి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా ఫిజీషియన్ల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా ఫిజిషియన్ డాక్టర్ల (ఎపిఐటిఎస్) నూతన కార్యవర్గాన్ని శనివారం స్థానిక సంఘ భవనంలో ఘనంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల ప్రక్రియకు ఎన్నికల అధికారిగా సీనియర్ డాక్టర్ దామెర రాములు వ్యవహరించి, నూతన కమిటీని అధికారికంగా ప్రకటించారు. సంఘం నూతన చైర్మెన్‌గా డాక్టర్ ముఖేష్, జనరల్ సెక్రెటరీగా డాక్టర్ చింత పండు రవికుమార్, కోశాధికారిగా డాక్టర్ మహేష్ బాబు ఎన్నికయ్యారు. అలాగే వైస్ చైర్మెన్లుగా డాక్టర్ సుమల, డాక్టర్ రణీత్, జాయింట్ సెక్రెటరీలుగా డాక్టర్ శ్రీకర్, డాక్టర్ దయాకర్ బాధ్యతలు చేపట్టారు. కార్యవర్గ (ఈసి) సభ్యులుగా డాక్టర్లు మహేష్, ప్రశాంత్, అఖిలారెడ్డి, జవహార్ శృతి రెడ్డి, బి.రవిలు ఎన్నికయ్యారు.

# మల్టీపర్పస్ జీవో 51ని రద్దు చేసి కారోబార్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలి

**ప్రజాపక్షం/మోర్తాడ్:** తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్(టియుసిఐ) రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా శనివారం రోజు మోర్తాడ్ మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయం వద్ద దర్నా చేసి గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవో కి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐయూకేఎంఎస్) నిజామాబాద్ రూరల్, కమారెడ్డి సంయుక్త జిల్లా అధ్యక్షులు జి.కిషన్ తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్( టియుసిఐ) జిల్లా నాయకురాలు వి.సత్తెమ్మ లు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రామ పంచాయతీ కార్మికులకు పెంచుతానని ప్రకటించిన జీతాలను వెంటనే అమలు చేయాలని, ప్రతి నెల ఒకటో తారీఖు నాడు జీతాలు ఇవ్వాలని, అలాగే ఉద్యోగ భద్రత కల్పించి, పిఎఫ్ ఈఎస్ఐ ఇన్స్యూరెన్స్ అమలు చేయాలని, పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా కార్మిక సంఖ్యను పెంచాలన్నారు.



పనిభారం తగ్గించాలని, అలాగే మల్టీపర్పస్ 51జీవోను రద్దు చేయాలని కోరుతూ కారోబార్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని కోరారు. కార్మికులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల రూపాయాలు ఇవ్వాలని అన్నారు. చనిపోయిన కుటుంబానికి పది లక్షల గ్రాట్యూటీ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దయల్ సింగ్, కిషన్, దశరథ్, గంగు, ముత్తన్న, గంగు, ముత్తక్క, నర్సయ్య, చిన్నక్క, గజానంద్, ముత్తు గంగారాం, మజీద్, పోశెట్టి, మోర్తాడ్ మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల కార్మికులుపాల్గొన్నారు.

# నీట్ ఎగ్జామ్ సెంటర్‌లో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఈనెల 21న జరగనున్న నీట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్‌ను పురస్కరించుకుని కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం జిల్లా కేంద్రంలోని నాగారంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్సియల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. పరీక్ష నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లను అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. ప్రశ్న పత్రాలను తరలించే రూట్ మ్యాప్‌ను సైతం స్వయంగా పరిశీలించారు. కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు మధ్య పకడ్బంధీగా పరీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే అభ్యర్థులను లోనికి అనుమతించాలని, అభ్యర్థులతో పాటు సిబ్బంది కూడా ఏ ఒక్కరూ సెల్‌ఫోన్లు ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తేకూడదన్నారు. కాగా, విద్యార్థులు ఇబ్బంది పడకుండా పరీక్షా కేంద్రాల్లోని ఆయా గదుల వివరాలను తెలియజేసేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా తాగునీటి వసతితో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను తప్పనిసరిగా అదుబాటులో ఉంచాలని, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఎఎన్ఎంలను నియమించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో సెల్‌పోన్లు, ఇతర ఎల



క్ట్రానిక్ ఉపకరణాలు అనుమతించబోమని స్పష్టం చేశారు. ఏ చిన్న తప్పిదానికి సైతం అవకాశం లేకుండా నీట్ ప్రవేశ పరీక్షను పక్కాగా నిర్వహించాలని సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరగాలని అధికారులకు సూచించారు. మధ్యాహ్నం 2 గంటల నుండి 5.15 గంటల వరకు ఎంట్రెన్స ఎగ్జామ్ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి 1.30 గంటల వరకు విద్యార్థులను కేంద్రాల్లోకి అనుమతిస్తారని, ఒక్కనిమిషం ఆలస్యమైనా అనుమతి ఉండదని స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులున్నారు.

# ప్రమాణ స్వీకారం చేయకుండానే.. అర్బన్ డివిజన్ అధ్యక్ష నియమాకాలు రద్దు

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఇటీవల ప్రకటించిన 60డివిజన్లకు సంబంధించిన అర్బన్ అధ్యక్షుల నియామకాలను రద్దు చేయటం, ప్రమాణ స్వీకారం చేయకుండానే నియామకాలు నిలిపివేయటం చర్చనీయాంశంగా మారింది. టీపీసీసీ అధ్యక్షులు మహష్‌కుమార్‌గౌడ్ స్వంత జిల్లాలో ఇలా జరగడం విస్మయానికి గురి చేసింది. గురువారం నియామకాలు నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై అర్బన్ డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఓ ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ సంప్రదింపులతో మే 30న నగర డీసీసీ నగరంలోని 60 డివిజన్లకు సంబంధించిన అధ్యక్షుల నియామకాలను విడుదల చేయటం జరిగిందన్నారు. ఇందులో కొన్ని డివిజన్ల నుంచి అధ్యక్షుల నియామకాలపై ఫిర్యాదులు వచ్చాయని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ఆదేశాలతో రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుమార్ రావు, బొబ్బిలి రామకృష్ణకు నియామకాలను తాత్కలికంగా నిలిపివేయాలని ఉత్తర్వులు



జారీ చేసినట్లు తెలిపారు.నగరంలోని ఆర్మూర్, నిజామాబాద్ రూరల్, నిజామాబాద్ అర్బన్లకు సంబంధించిన డివిజన్ అధ్యక్షుల నియామకాలను తాత్కలికంగా నిలిపివేయటం జరిగిందన్నారు. త్వరలో ఫిర్యాదులను పరిశీలించి నియామకాలను విడుదల చేస్తామన్నారు. ఇటీవల జరిగిన నియామకాలపై అభ్యంతరాలున్న వారు తనని సంప్రదించాలని కోరారు.

# ఎంపిడిఒగా పదోన్నతి పొందిన ఎంపిఒకు సన్మానం

**ప్రజాపక్షం / ఖానాపూర్ :** ఖానాపూర్ మండల ఎంపీఓ చిక్యాల రత్నాకర్‌రావుకు ఎంపిడీఓ గా పదోన్నతి లభించింది శనివారం మండలంలోని బీర్నంది గ్రామ పంచాయతీ సందర్శనకు డీ.ఎల్పి.ఓ. లింగయ్యతో పాటు వచ్చిన ఎంపీఓను బీర్నంది ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను అభినందించి ఆయన సేవలను కొనియాడారు.



ఈ కార్యక్రమంలో హెచ్.ఎం. జి.ఎల్వీ ప్రసాద్, ఉపాధ్యాయులు ప్రకాష్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పిట్లం చేనేతసంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/పిట్లం:** పిట్లం మండల చేనేత సహకారసంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. శనివారం నిర్వహించిన ఎన్నికల్లో నూతన అధ్యక్షునిగా మరగల వేణు, ఉపాధ్యక్షులు లోక సంతోష్, ప్రధాన కార్యదర్శి సనపుల దత్తాత్రి, కోశాధికారి కర్రె సుజాతలను డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన కార్యవర్గానికి ఎలక్షన్ ఆఫీసర్‌గా వ్యవహారించిన టి.మురళీధర్‌గౌడ్ నియామకపత్రాలు అందజేశారు. ఈ మేరకు నూతన అధ్యక్షుడు మరగల వేణు మాట్లాడుతూ త్వరలో నూతన సభ్యత్వ నమోదు, అర్హులైన వారికి పెన్షన్లు ఇప్పించేందుకు కృషిచేస్తామని, నిరుపయోగంగా ఉన్న సంఘ భవనం మరమ్మతులకు తనవంతుగా 50 వేల రూపాయల ఆర్థిక సహాయం, ఉపాధ్యక్షుడు లోక సంతోష్ 20 వేల రూపాయలు విరాళంగా అందజేస్తామని సంఘ సభ్యుల సమక్షంలో ప్రకటించారు. మాజీ అధ్యక్షుడు సనపుల మధు, నీలకంఠ సంఘం అధ్యక్షుడు మరగల దయానంద్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మూకుమ్మడి రాజీనామా



**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో శనివారం సొసైటీ డైరెక్టర్లకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సొసైటీ చైర్మన్, సెక్రటరీలు ఉప్లూర్ గ్రామ రైతులకు రెండు లారీల యూరియాను తరలించినట్లు ఆరోపణలు వెలువడ్డాయి. సొసైటీ డైరెక్టర్లకు తెలియకుండా రెండు లారీల యూరియాను తరలించడాన్ని నిరసిస్తూ సొసైటీ డైరెక్టర్లు మూకుమ్మడిగా రాజీనామా చేసినట్లు ప్రకటించారు. ఆన్‌లైన విధానాన్ని పాటించకుండా ఆఫ్‌లైన్‌లో ఉప్లూర్ రైతులకు యూరియా పంపిణీ చేయటంపై కమ్మర్‌పల్లి గ్రామ రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పూర్తిస్థాయి విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డైరెక్టర్లు రైతులు డిమాండ్ చేశారు.

## ఐఐటి సాధించిన ధీక్షిత రెడ్డికి ఘన సన్మానం

### బిజెపి నేత సత్యనారాయణ గౌడ్

**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** ఐఐటీ (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) లో సీటు సాధించిన ధీక్షిత రెడ్డిని బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నిర్మల్ ఉమ్మడి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు వి.సత్యనారాయణ గౌడ్ శనివారం నిర్మల్ పట్టణంలోని శాస్త్రీనగర్‌లో ఘనంగా సన్మానించారు. భాజాపా జిల్లా ప్రధాన కార్యదర్శి, తానూర్ మండలం ఎల్వీ గ్రామానికి చెందిన యాతలం చిన్నారెడ్డి కుమార్తె అయిన ధీక్షిత రెడ్డి జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం పట్ల ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పట్టుదలతో, సాధించాలనే తపనతో చదివి ఆల్ ఇండియా లెవెల్‌లో సీటు సాధించడం చాలా గొప్ప విషయమని ఈ సందర్భంగా ధీక్షిత రెడ్డిని ఆయన ప్రశంసించారు. భవిష్యత్తులో టెక్నాలజీలో మరింత పట్టు సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని, శాస్త్రీయ సాంకేతిక రంగాల్లో తనకంటూ ఒక ప్రముఖ స్థానాన్ని సంపాదించి దేశ సేవలో భాగస్వామ్యం కావాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే విద్యార్థినిని ఎంతో చక్కగా ప్రోత్సహించిన తండ్రి చిన్నారెడ్డికి, వారి కుటుంబ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. నాయకులు రమణగౌడ్, సుధీర్‌సింగ్ త పాల్గొన్నారు.



# ప్రభుత్వ రంగ పాడి పరిశ్రమ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో విజయా డైరీ పురోగతిపై జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత శాఖల అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయా డైరీ ద్వారా పాడి రైతులకు అందుతున్న సేవలు, పాల సేకరణ సామర్థ్యం పెంపు మార్కెటింగ్‌లో చేపట్టాల్సిన మార్పులపై చర్చించారు. నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పాడి పరిశ్రమను లాభాల బాటలో నడిపించేందుకు క్షేత్రస్థాయిలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఆదేశించారు. పాల సేకరణ కేంద్రాల విస్తరణ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రధాన ద్యేయంగా పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. విజయా డైరీ ఉత్పత్తులు, ఎల్లప్పుడూ నాణ్యతను పాటిస్తూ, మార్కెట్లో వాటి లభ్యతను విస్తృతం చేయడం ద్వారా వినియోగదారుల నమ్మకాన్ని చూరగొనాలని సూచించారు. పాడి రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు, రాయితీలను అర్హులైన ప్రతీ ఒక్కరికీ సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మహిళా సంఘాల ద్వారా పాడి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పాడి పరిశ్రమ అభివృద్ధికి ఉన్న అవకాశాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలిపేర్కొన్నారు. విజయా డైరీని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన సహాకారం అందిస్తామన్నారు. ప్రభుత్వ రంగ పాడి పరిశ్రమ అభివృద్ధి వల్ల పాడి రైతులు ఆర్థికంగా లాభం పొందడమే కాకుండా, ప్రజలకు మెరుగైన పాలు, పాల ఉత్పత్తులు అందుతాయని తెలిపారు. కలెక్టర్‌కు విజయా డైరీ ఉత్పత్తులు సంస్థ అధికారులు అందజేశారు. ఈ సమావేశంలో విజయా డైరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, డీ.ఆర్డీ.ఓ. విజయలక్ష్మి, పశుసంవర్ధక అధికారి బాలిగ్ అహ్మద్, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఎల్డీం రాంగోపాల్,సిబ్బంది పాల్గొన్నారు.

# 23న రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్

## ఎబివిపి నిర్మల్ జిల్లా కన్వీనర్ దినేష్




**ప్రజాపక్షం / నిర్మల్ రూరల్ :** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈ నెల 23న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్‌కు ఏబీవీపి పిలుపునిచ్చింది. ఈ మేరకు శనివారం నిర్మల్‌లో ఏబీవీపి జిల్లా కన్వీనర్ మూడపెల్లి దినేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా విద్యాశాఖను కలిగి ఉండి, కూడా ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలలకు బ్రాండ్ అంబాసీడర్‌గా వ్యవహరిస్తున్నారని తీవ్రంగా ఆరోపించారు. రేషనలైజేషన్ పేరుతో రాష్ట్రంలో 23 వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసి పేద విద్యార్థులను చదువుకు దూరం చేయాలని ప్రభుత్వం కుట్ర పన్నుతోందని, ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేటు , కార్పోరేట్ విద్యాసంస్థల విచ్చలవిడి ఫీజుల దోపిడీకి ప్రభుత్వం రెడ్ కార్పెట్ పరిచిందని ఎద్దేవా చేసిన ఆయన, వెంటనే ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలన్నారు. ప్రైవేటు స్కూళ్ళలో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్లు కేటాయించాలనే విద్యా హక్కు చట్టాన్ని (RTE) ప్రభుత్వం అటకెక్కించిందని విమర్శించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పర్యవేక్షించేందుకు ఖాళీగా ఉన్న డీఈఓ, ఎంఈఓ, పోస్టులతో పాటు టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని దినేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకే పర్మిషన్‌తో పలు బ్రాంచిలు నడుపుతూ పాఠశాలలను వ్యాపార కేంద్రాలుగా మార్చిన కార్పోరేట్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమై రోజులు గడుస్తున్నా ఇంతరవకు విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ అందించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించాలని, ఫుడ్ పాయిజన్ కాకుండా నాణ్యమైన భోజనం పెడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బ్రేక్ పాస్ట్ స్కీమ్‌ను తక్షణమే అమలు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా విద్యా వ్యవస్థను గాడిలో పెట్లాని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ నెల 23న జరగబోయే పాఠశాలల బంద్‌కు విద్యార్థులు, తల్లిదండ్రులు సహకరించి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపి నాయకులు, నితీష్, హరి, వంశీ, సాయి, అభి, అక్షయ్, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# బ్లూబెల్స్‌లో ముందస్తు అంతర్జాతీయ యోగా దినోత్సవం

**ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ :** కరీంనగర్‌లోని హనుమాన్ నగర్ ప్రాంతంలో ఉన్న బ్లూబెల్స్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని, రోడ్డు భద్రత వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం, హెల్మెట్ ధరించడం, జీబ్రా క్రాసింగ్‌ను ఉపయోగించడం, వాహనాలు నడిపేటప్పుడు సెల్‌ఫోన్ వినియోగాన్ని నివారించడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని చిన్నప్పటినుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. యోగా ప్రాముఖ్యతను తెలిపారు. ఉపాధ్యాయులు, వివిధ యోగాసనాలు వేసి ప్రాముఖ్యతను తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చైర్మన్ జంగా సునీత మనోహర్ రెడ్డి మాట్లాడుతూ యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడంతోపాటు ఏకాగ్రత, జ్ఞాపకశక్తి క్రమశిక్షణను అభివృద్ధి చేస్తుందన్నారు.

# ఎమ్మెల్యే సతీమణి రూపాదేవికి ఘన నివాళి

**ప్రజాపక్షం / గంగాధర :** చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి 2వ వర్ధంతిని గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రజా కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రూపాదేవి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న 260 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ ఏడాది 10వ తరగతి పరీక్షల్లో జిల్లా పరిషత్ పాఠశాలలో చదివి మండలస్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులకు మొదటి టాపర్ కురిక్యాల గ్రామానికి చెందిన కె.శ్రీజకు రూ.6 వేలు, రెండవ టాపర్ బూరుగుపల్లి గ్రామానికి చెందిన బి.సంజనకు రూ.4 వేలు నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా పని చేసిన రూపాదేవి అందరికీ నాణ్యమైన విద్య అందాలని కోరుకునేదని ఆమె ఆశయాలకు అనుగుణంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నియోజకవర్గంలో విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తయారు చేయడంలో తన మార్క్ చూపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పురుమల్ల మనోహర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దుబ్బాసి బుచ్చయ్య, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ముద్దం నగేశ్, మాజీ జడ్పిటీసీ సత్తు కనుకయ్య, సర్పంచులు వేముల భాస్కర్, రేండ్ల శ్రీనివాస్ బీర్ల ఆనంద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, సర్పంచులు బాసవేణి శ్రీనివాస్ లింగాల లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పడాల రాజన్న, రాచమల్ల భాస్కర్, సంపత్, రేండ్ల రాజిరెడ్డి, దూలం వీరేశం, మేర్గ కొండయ్య, గుజ్జుల బాపురెడ్డి, కోలేపాక స్వామి, ఆరె రాజశేఖర్, ప్రవీణ్ రెడ్డి, కడారి కనుకయ్య, చిందం ఆంజనేయులు, దానే ఓదెలు, దాతు అంజి, పెంచాల చందు, ముచ్చ శంకరయ్య, కొలపురి లక్ష్మణ్, తాళ్ల శ్రీనివాస్, తాళ్ల సురేశ్, ప్రేమ్ , శ్రీకాంత్, తోట సంధ్య విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**ప్రజాపక్షం / ఖానాపూర్ రూరల్ :** ఖానాపూర్ మండలం కొలాంగూడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆ గ్రామ సర్పంచ్ ఆత్రం అర్జున్ నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న పాఠ్య పుస్తకాలతో పాటు విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా ప్రభుత్వం కార్యక్రమాలను ప్రవేశపెడుతోందని అన్నారు. ఈ విద్యా సంవత్సరం ఆదునిక వసతులతో పాఠశాలను ఉన్నత స్థితికి తీసుకెళ్తామని తెలిపారు. విద్యార్థులు బాగా ఇష్టపడి చదవాలని సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు, బ్యాగులు, యూనిఫాం, షూ, వాటర్ బాటిల్స్, టై బెల్ట్ మధ్యాహ్న భోజనం, రాగి జావా మొదలగు అన్ని విద్యా సామాగ్రిని ప్రభుత్వం అందిస్తోందని అన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఖర్చు లేకుండా ఉత్తమ విలువలతో కూడిన చదువు అందించే ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలని గ్రామస్తులకు కోరారు. ఉప సర్పంచ్ సోనేరావు, ఉపాధ్యాయులు తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలను.. తనిఖీ చేసిన డిఎల్‌పిఒ



**ప్రజాపక్షం / ఖానాపూర్ రూరల్ :** ఖానాపూర్ మండలంలోని బీర్నందీ, ఎర్వచింతాల్, కొలాంగూడ గ్రామ పంచాయతీలను శనివారం డి.ఎల్.పి.ఓ. లింగయ్య తనిఖీ చేశారు. నర్సరీ ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించి ఇళ్ళను త్వరితగతిన పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. అంతకుముందు ఆయన బీర్నందీ ఉప్పత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్బంగా డీ.ఎల్.పి.ఓ. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మోటివేషన్ తరగతి నిర్వహించి 10వ తరగతి చదువు పట్ల అవగాహన కల్పించారు. విద్యార్థులు ఇష్టపడి చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో చిక్యాల రత్నాకర్‌రావు, పంచాయతీ కార్యదర్శులు, దేవేందర్ రెడ్డి, గంగాధర్, మహేష్, ఆపరేటర్ సాగర్, హెచ్.ఎం. జీఎల్వీ ప్రసాద్ , ఉపాధ్యాయులు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌సిఎ వ్యవహారాలపై సంచలన ఆరోపణలు

## సిఐడి ధర్యాప్తునకు టిసిఎ డిమాండ్

**ప్రజాపక్షం / నిర్మల్ రూరల్ :** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ) లో చోటు చేసుకుంటున్న పరిణామాలపై తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టిసిఎ) సంచలన ఆరోపణలు చేసింది. హెచ్.సి.ఏ.కి అనుబంధంగా ఉన్న క్లబ్‌ల విక్రయం టీజి20 లీగ్ నిర్వహణ తదితర అంశాల్లో భారీ స్థాయిలో ఆర్థిక అవకతవకలు జరిగాయని టీసిఏ నిర్మల్ జిల్లా కోచ్ రామరాజు శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. భారీ స్థాయిలో ఆర్థిక లావాదేవీలు జరిపారని, క్రికెట్ అభివృద్ధి పేరుతో వ్యవస్థను కొందరు తమ వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగించుకున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. మరోవైపు హెచ్.సి.ఏ.లో అధికారికంగా ఏలాంటి అనుమతి లేని రెండో బ్యాంకు ఖాతాను తెరిచి, దాని ద్వారా టీజి20 లీగ్ నిర్వహణకు సంబంధించిన నిధుల లావాదేవీలు జరిపినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని, దీనిపై పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని ఆయన కోరారు. హెచ్.సి.ఏ.లో చోటుచేసుకున్న నిధుల మళ్ళింపు ఆర్థిక లావాదేవీలు, క్లబ్‌ల వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను వెలుగులోకి తీసుకురావాలని టీసిఏ లోకాయుక్తను ఆశ్రయించిందని తెలిపారు.